బురద రోడ్డు.. వాహనదారుల తిప్పలు

- నాగంపేట, పొన్నాలపల్లెను కలిపే దారి అధ్వానం
- బీటీ రోడ్డుగా మార్చాలని విజ్ఞప్తి



బురదమయంగా నాగంపేట - పొన్నాలపల్లె రోడ్డు

గంభీరావుపేట: గంభీరావుపేట మండలం నాగంపేటకు వచ్చే అన్ని రోడ్లు బీటీగా ఉన్నాయి. కానీ గంభీరావుపేట నుంచి గొల్లపల్లికి వెళ్లే ప్రధాన రహదారిని కలిపే లింక్ రోడ్డుకు మాత్రం ఏళ్లు గడిచినా మోక్షం లభించడం లేదు. కేవలం కిలోమీటర్ దూరం ఉన్న మట్టి రోడ్డును బీటీగా మార్చాలనే ప్రజలు కోరుతున్నా కల నెరవేరడం లేదు. గత ప్రభుత్వంలో అప్పటి నాయకులు హామీ ఇచ్చినా అమలుకు నోచుకోలేదు. కిలోమీటర్ దూరం ఉన్న మట్టి రోడ్డు ఏటా వర్షాకాలంలో బురదమయంగా, గుంతలు ఏర్పడి ప్రయాణికులకు నరకప్రాయంగా మారుతోంది. మండల కేంద్రానికి వెళ్లాలంటే మల్లుపల్లి, నాగంపేట, సముద్రలింగాపూర్ తదితర గ్రామాలకు ఈ రోడ్డు దగ్గరగా ఉంటుంది. నిత్యం ఈ మార్గం గుండానే ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. అంతటా బీటీ రోడ్డున్నా.. కేవలం కిలోమీటర్ దూరం ఉన్న లింక్ రోడ్డు మాత్రం బీటీగా మారడం లేదు. వర్షపు నీటితో మట్టి రోడ్డు కాస్త బురదగా మారి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అడుగడుగునా గుంతలతో ప్రయాణమంటేనే వాహనదారులు జంకుతున్నారు.

బీటీ రోడ్డుగా మార్చాలి



ఏళ్లుగా లింక్ రోడ్డు కోసం ఎదురుచూస్తున్నాం గతంలో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించారు. కానీ నిధులు రాలేదు. ఎన్నో గ్రామాలకు దూరం తగ్గించే ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి.

– దోమకొండ ఎల్లం, నాగంపేట



చందుర్తి : చందుర్తి మండలం ఎన్గల్ నుంచి మర్రిగడ్డ వరకు పంచాయతీరాజ్ శాఖ రోడ్డు పైకి ముళ్ల కంపలు రావడంతో ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రెండు, మూడేళ్లుగా మెయింటెన్స్‌లు పనులు చేపట్టకపోవడంతో రోడ్డు పొడవునా ఎదురెదురుగా వాహనాలు వస్తే సైడ్ ఇచ్చేందుకు ఇబ్బంది తప్పడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : వెంకటేశ్వర్లు పంచాయతీరాజ్ ఏఈ, చందుర్తి సెల్ : 9866179335

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

క్లుప్తంగా

పుణ్యక్షేత్రాల ప్రత్యేక టూర్ ప్యాకేజీ

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల నుంచి వివిధ పుణ్యక్షేత్రాల దర్శనానికి ప్రత్యేక టూర్ ప్యాకేజీ ఖరారు చేసినట్లు సిరిసిల్ల ఆర్టీసీ డీఎం ప్రకాశ్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31న ఉదయం 5గంటలకు కొత్తబస్టాండ్ నుంచి యాదగిరిగుట్ట–స్వర్ణగిరి – మానసాదేవి–వర్గల్– కొమురవెల్లి దర్శనాలకు ప్రత్యేక డీలక్స్ బస్సు నడిపిస్తున్నామన్నారు. యాత్రికులతో బయల్దేరిన బస్సు నిర్ణీత పుణ్యక్షేత్రాల దేవాలయాల దర్శనానంతరం తిరిగి అదేరోజు రాత్రి సిరిసిల్లకు చేరుకుంటుందన్నారు. పెద్దలకు రూ.750, పిల్లలకు రూ.450 ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9063403971, 9959225929, 7382850611, 6304171291, 9494637598 నంబర్లలో సంప్రదించాలన్నారు.

జేఎన్టీయూలో దంత వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

వేములవాడ అర్బన్ : జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం చంద్రంపేటకు చెందిన లన్స్ డెంటల్ కేర్ ఆధ్వర్యంలో గురువారం దంతవైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు దంతవైద్యపరీక్షలు చేసి, మందులు ఉచితంగా అందించారు. ఈ శిబిరంలో కాలేజీ ప్రిన్సిపాల్ టి.వేణుగోపాల్, వైద్యులు శిల్పారెడ్డి, గోలి చందన, బొడిగె దీపక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

సిరిసిల్ల అర్బన్ : వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం సింగిల్‌విండో చైర్మన్ రేగులపాటి కృష్ణ దేవరావు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. పట్టణ పరిధిలోని రగుడులో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సమక్షంలో పార్టీలో చేరగా వారు కృష్ణదేవరావుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరం సింగిల్‌విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంక్షేమ పథకాలు ఆకర్షితుడైన పార్టీలో చేరినట్లు తెలిపారు.

ప్రత్యేక పూజలు



ముస్తాబాద్: అమ్మ కరుణించు కన్యకా పరమేశ్వరి తల్లీ అంటూ మండలకేంద్రంలో ఆర్యవైశ్య మహిళలు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. మార్కెట్‌లోని శివాలయంలో కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నామని మహిళలు పేర్కొన్నారు. తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.


వైద్యాధికారులు పర్యవేక్షించాలి



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

వేములవాడరూరల్: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. చాలాగ్రామాల్లో వైరల్ ఫీవర్‌తో గ్రామీణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వేములవాడ మండలంలోని నూకలమర్రి, చెక్కపల్లి, ఎదురుగట్ల, వట్టెంల, హన్మాజిపేట గ్రామాల్లో చాలా మంది వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారని, కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం లేదని ఆయాప్రజలు వా పోతున్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది క్యాంపులు నిర్వహించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అన్నిగ్రామాల్లో వైద్యాధికారులు పర్యవేక్షించాలని కోరుతున్నారు.

వాటర్ ప్లాంట్ వితరణ



వితరణ చేస్తున్న పూర్వ విద్యార్థులు

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్ ప్రాథమిక పాఠశాలలో 1982–83 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.50వేల విలువైన వాటర్ ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. విద్యార్థులకు వసతులు కల్పించేందుకు తమవంతు సహకారమందిస్తామన్నారు. త్వరలోనే విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌ను అందిస్తామని, చీటి మధుసూదన్‌రావు అన్నారు. హెచ్ఎం స్వామిగౌడ్, పాఠశాల కమిటీ చైర్మన్ జక్కుల పద్మ, ప్యాక్స్ డైరెక్టర్ సతీశ్‌చందర్, మాజీ సర్పంచ్ కల్యాణి, మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, మాజీ ఎంపీటీసీ సొల్ల లలిత, వీడీసీ చైర్మన్ నక్కదాసరి రవి, బీజేపీ మండల అధ్యక్షుడు క్రాంతి, సీఆర్పీ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్



మాట్లాడుతున్న కంచర్ల రవిగౌడ్

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను యూరియా కోసం అరిగోస పెడుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడుతుండగా, ప్రభుత్వం ఎరువుల కొరత లేదనడం విడ్డూరమన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పదేళ్లపాలనలో రైతులకు ఎరువుల కొరత లేదని గుర్తు చేశారు. యూరియా కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమావేశంలో నాయకులు వడ్లూరి సాయి, సూర్య, ఎస్కే అప్రోచ్, వడ్లూరు వేణు, ఎండి సల్మాన్, కాసర్ల శ్రీను, వెలుమల శ్రీనివాసరావు, హరీశ్, అందే సుదర్శన్, రాము, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి



బోయినపల్లి : ఇన్‌చార్జి తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

బోయినపల్లి: మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఎన్.భూపేశ్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. మండలంలో పలు రహదారులు చెడిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, స్తంభంపల్లి, బోయినపల్లి, విలాసాగర్ రోడ్లవద్ద లో లెవల్ కల్వర్టులతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. మిడ్ మానేరు నిర్వాసితుల ఆర్అడ్ఆర్ సమస్యలు పరిష్కరించాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక ఇప్పించాలని కోరారు. నాయకులు గుడి రవీందర్‌రెడ్డి, ఉదారి నర్సింహాచారి, రాజూరి కిరణ్, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, తుమ్మనపెల్లి కిరణ్, బోగోజి గంగాదర్‌చారి, సారంపల్లి రాజు, గంగయ్య తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని సమస్యల పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ ఎంఏ ఫరూక్‌కు బీజేపీ మండల నాయకులు వినతిపత్రం అందించారు. మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, యూరియా కొరత తీర్చాలని కోరారు. ఇక్కడ బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్, నాయకులు దేశెట్టి శ్రీనివాస్, సంతోష్, మామిడి హరీశ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



ఇల్లంతకుంట: ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరాంచాలని జిల్లా టీపీటీఎఫ్ అధ్యక్షుడు దుమాల రామనాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం పర్యటించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. మండల టీపీటీఎఫ్ అధ్యక్షుడు రామలింగారెడ్డి, లౌడ్య శ్రీనివాస్, బాలగౌడ్, కుమారస్వామి, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• ఉపకార వేతనాలు సద్వినియోగం చేసుకోవాలి

ముస్తాబాద్: కేంద్ర ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలను బీడీ కార్మిక కుటుంబాలు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీడీవో లచ్చాలు కోరా రు. మండలకేంద్రంలోని రైతువేదికలో బీడీ కార్మిక ఉపకార వేతనాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు గురువారం అవగాహన కల్పించారు. ఆరు నుంచి పదో తరగతి చదివే విద్యార్థులు ఈనెల 31లోపు, ఇంటర్, డిగ్రీ, పీజీ చదివే విద్యార్థులు అక్టోబర్ 31లోగా దరఖాస్తు చేయాలన్నారు. కార్మిక అధికారి నజీర్ అహ్మద్, వైద్యాధికారి వెంకటేశ్, ఫార్మసిస్ట్ మధు, ఎంపీవో వాజీద్, ఈవో రమేశ్, తదితరున్నారు.

• రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం

గంభీరావుపేట: మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం గురువారం ఎన్నికై ంది. అధ్యక్షుడిగా మేకార్తి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు చంద్రయ్య, ఆర్థిక కార్యదర్శిగా నర్సయ్య, ఉపాధ్యక్షులుగా శనిగరం పురుషోత్తం, సంయుక్త కార్యదర్శిగా శనిగరపు ఆనందం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిద్దిరాములు, ప్రచార కార్యదర్శిగా నర్సయ్య, జిల్లా కౌన్సిలర్లుగా ధన్‌రాజ్, లక్ష్మయ్యలు ఎన్నికయ్యారు.

• నేటినుంచి 'పనుల జాతర'

వేములవాడరూరల్: మండలంలో శుక్రవారం నుంచి పనుల జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మండలంలో మిగిలిపోయిన పనులు, నూతన పనులు ప్రారంభోత్సవం కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో గ్రామాల్లో ఇంకుడుగుంతలు, రోడ్లు, షెడ్లు, ప్లానిటేషన్, టాయిలెట్స్ తదితర పనులను చేయనున్నట్లు పేర్కొన్నారు.

• నేడు సమావేశం

చందుర్తి: మండలంలోని అన్నిగ్రామాల గణేశ్ నవరాత్రోత్సవాల శాంతి కమిటీ సభ్యులతో చందుర్తి పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఉదయం 11గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లుఎస్సై జిల్లెల రమేశ్ తెలిపారు. అన్ని గ్రామాల ఉత్సవ శాంతి కమిటీల నిర్వాహకులు హాజరుకావాలని, ఉత్సవాల్లో పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

ఎల్లారెడ్డిపేట: కేంద్ర మంత్రి బండి సంజయ్ మోదీ కానుక పేరుతో ఇస్తున్న సైకిళ్లను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి అన్నారు. బండలింగంపల్లి, నారాయణపూర్ గ్రామాల్లో గురువారం బాలికలకు సైకిళ్ల పంపిణీ చేశారు. బండలింగంపల్లిలో 34, నారాయణపూర్‌లో 19 సైకిళ్లను అందజేశామన్నారు. ఎంఈవో కృష్ణహరి, హెచ్ఎంలు తిరుపతి, చంద్రశేఖర్, బీజేపీ నాయకులు దాసరి గణేశ్, నరేశ్, అంజనేయులు, బాలాగౌడ్, కృష్ణ, లహరి, స్రవంతి, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

• వృద్ధులకు సన్మానం

వేములవాడఅర్బన్: పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వారిని సన్మానించారు. ప్రిన్సిపాల్‌జ్యోతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

• క్రీడలకు ప్రాధాన్యం

ముస్తాబాద్: ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యమిస్తున్నట్లు పార్లమెంట్ ఎన్నికల కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోతుగల్ జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం ఎస్‌జీఎఫ్ క్రీడల్లో పాల్గొని మాట్లాడారు. పోతుగల్‌లో మూడు రోజులపాటు జరిగే ఎస్‌జీఎఫ్‌లో పాల్గొనే క్రీడాకారులు, అధికారులకు భోజన వసతి కల్పించానన్నారు. ఎంఈవో రాజిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

• 25న భవన నిర్మాణ కార్మికుల ధర్నా

వీర్నపల్లి: సీఐటీయూ మండల కమిటీ అధ్యక్షుడు భూక్య వెంకట్, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు గురువారం సమావేశం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు గుంటుక నరేందర్ మాట్లాడారు. మండలంలోని భవప నిర్మాణ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 25న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక, మొరం కొరతతో మెటీరియల్ ధరలు పెరిగి లబ్ధిదారులతోపాటు నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. జిల్లా కమిటీ సభ్యులు భూసరాజం, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

• ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు

తంగళ్లపల్లి: నిర్లక్ష్యంగా ఆటోనడిపి ఇద్దరు గాయపడటంతో ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై ఉపేంద్రాచారి తెలిపారు. ఈ నెల 20న ఆటో డ్రైవర్ నెల్లుట్ల శ్రీనివాస్ నిర్లక్ష్యంగా నడుపుతూ కేసీఆర్‌నగర్ నుంచి బద్దెనపల్లికి నడుచుకుంటూ వెళ్తున్న అక్కెనపల్లి నాగరాజును ఢీకొట్టగా గాయపడ్డాడు. ఆటోలో ఉన్న వల్లకాటి నారాయణకు గాయమైంది. బాధితుల పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, శ్రీ రామానందతీర్థ గ్రామీణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధి ఆధారిత కోర్సుల్లో ఉచిత శిక్షణ పొందే నిరుద్యోగ యువతనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ చైర్‌పర్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. అకౌంట్స్ అసిస్టెంట్ (ట్యాలీ) కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్, ఆటోమొబైల్ టూ వీలర్ సర్వీసింగ్, సోలార్ సిస్టం ఇన్‌స్టలేషన్, సర్వీస్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. పదో తరగతి, ఇంటర్ ఉత్తీర్ణులైన నిరుద్యోగులు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. 30 ఏళ్లలోపు వయస్సుగలవారు సంబంధిత జిరాక్స్ పత్రాలతో యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలంలోని జలాల్‌పూర్‌లో రామానంద తీర్థ గ్రామీణ సంస్థ కార్యాలయంలో అందించాలన్నారు. మరిన్ని వివరాలకు 9133908000 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్ ప్రభు త్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పెద్దూరి అమర్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈనెల 30,31న మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ అక్బర్ గురువారం తెలిపారు. అమర్‌ను ప్రధానోపాధ్యాయురాలు మధుమాలతీ, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్పొరేట్ వైద్యం అందించాలి

ముస్తాబాద్: మారుమూల పల్లెల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ముస్తాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, చక్రధర్‌రెడ్డి, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యుడు డాక్టర్ చంద్రశేఖర్ రావు, శ్రావణ్‌కుమార్, డాక్టర్ రమంతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డిపేట: జిల్లా రవాణాశాఖ అధికారి వంశీధర్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఆటో రిక్షాలకు ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్దని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రంలో కొనుగోలు చేసిన వాహనాలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు ట్యాక్స్ చెల్లించాలని తెలిపారు. ఇతర రాష్ట్రంలో కొని ఇక్కడ ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న కారుకు రూ.50వేలు వరకు ట్యాక్స్ వసూలు చేస్తున్నట్టు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్ గాజులపల్లిలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించామని ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మిప్రసన్న తెలిపారు. ఏఎన్ఎం స్వప్న, కార్యదర్శి హరిందర్‌రెడ్డి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.





తప్పని యూరియా కష్టాలు

చందుర్తి: రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. మండలంలోని బండపల్లికి చెందిన న్యాత దినాకర్, కటకం రవి ఇద్దరు రై తులు సనుగుల సొసైటీకి ఎరువుల బస్తాలు వస్తాయని వారం రోజులుగా ఎదురుచూశా రు. ఆశలు సన్నగిల్లిన రైతులు వేములవాడ పట్టణానికి వెళ్లి క్యూలో నిలబడి మూడు యూ రియా బస్తాలను ద్విచక్రవాహనాలపై తీసుకెళ్తున్నారు. వారంరోజుల క్రితం సనుగుల సొసైటీకి 900 ఎరువుల బస్తాలను సరఫరా చేస్తామని తెలిపి కేవలం 250బస్తాలు సరఫరా చేయడంతో రైతులకు యూరియా కొరత తీరడం లేదు. ఇప్పటికైనా సనుగుల సొసైటీకి యూరియా సరఫరా చేయాలని కోరుతున్నారు.

బంజారాల హక్కులను ప్రభుత్వం కాపాడుతుంది



ఎల్లారెడ్డిపేట : తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ దయాకర్, నాయకులు



ముస్తాబాద్ : గిరిజన సంప్రదాయ దుస్తులతో విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: బంజారాల హక్కులను ప్రభుత్వం కాపాడుతుందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం జరిగిన తీజ్ వేడుకలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 98 బంజారా జాతులు ఉన్నాయన్నారు. గిరిజన మహిళల నృత్యాలు ఆకట్టుకున్నాయి. యువతులు నారుతో ఏర్పాటు చేసిన బుట్టలను గిద్ద చెరువులో నిమజ్జనం చేశారు. బంజారాసంఘం నాయకులు కిరణ్‌నాయక్, సకారాంనాయక్, రామచంద్రం నాయక్, హరిదాస్ నాయక్, ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, వైస్ చైర్మన్ రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ మండలం నూకలమర్రిలోని తండాలో తీజ్ ఉత్సవాలను నిర్వహించారు. ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. తండావాసులు ఈర్యానాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండలం జగదాంబతండాలో తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోధుమ నారు బుట్టలను సమీప చెరువులో నిమజ్జనం చేశారు.

యూరియాను రాజకీయం చేయడం సరికాదు

ముస్తాబాద్: యూరియా సరఫరాను రాజకీయం చేయడం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కే దక్కిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. యూరియా తయారీ సరఫరా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ బాధ్యత అన్నారు. ముస్తాబాద్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. రైతులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరించొద్దని బీఆర్ఎస్, బీజేపీలకు డిమాండ్ చేశారు. తెలంగాణకు ఖరీఫ్‌లో రావాల్సిన యూరియా 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అన్నారు. ఇప్పటి వరకు వచ్చింది కేవలం 5.42లక్షల మెట్రిక్ టన్నులే అన్నారు. ఇంకా 2.88లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం నుంచి రావాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, కనమేని చక్రధర్‌రెడ్డి, కొండం రాజిరెడ్డి, వెల్ముల రాంరెడ్డి, గజ్జెల రాజు, దీటి నర్సింలు, శ్రీను, యాదగిరిగౌడ్, ధర్మేందర్, లక్ష్మి, మట్ట రాణి, అనిత, ప్రశాంత్, నరేశ్, విజయ్ పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

గిరిజన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని సేవాలాల్ తండాలో గురువారం జరిగిన తీజ్ ఉత్సవాల్లో కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, కొండం రాజిరెడ్డి, తలారి రాణి, కలకొండ లక్ష్మి, వెల్ముల రాంరెడ్డి, ముణ్యానాయక్, నాగరాజు నాయక్, నర్సింలునాయక్, రాజు, ప్రశాంత్, భాను, తదితరులు పాల్గొన్నారు.

ఒకేరోజు ముగ్గురు మృత్యువాత

- నారాయణపూర్‌లో విషాదం



లక్ష్మి (ఫైల్)



రాజవ్వ (ఫైల్)



శ్రీనివాస్ రెడ్డి (ఫైల్)

ఎల్లారెడ్డిపేట: ఒకేరోజు పక్షవాతంతో ముగ్గురు మృత్యువాత పడడంతో ఆగ్రామంలో విషాదం అలుముకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని నారాయణపూర్‌లో పక్షవాతంతో బాధపడుతున్న ముగ్గురు గురువారం మృతిచెందారు. గ్రామానికి చెందిన మోతె లక్ష్మి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, బండ రాజవ్వ కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. అనారోగ్యంతో పాటు వృద్ధాప్యంతో మంచానికే పరిమితం కాగా ఒకేరోజు ముగ్గురు మృతిచెందడంతో గ్రామస్తులు విచారం వ్యక్తంచేశారు.

కాలువల్లో పూడిక, పిచ్చిమొక్కలు తొలగించాలి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ శివారులోని సింగసముద్రం ఆయకట్టు సాగునీటి కాలువల వెంట పేరుకుపోయిన గడ్డి, చెత్త, పిచ్చిమొక్కలు తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆయకట్టు రైతులు గురువారం సాగునీటి కాలువల వద్ద ఆందోళనకు దిగారు. కాలువల్లో పేరుకుపోయిన మొక్కలతో నీరు సింగసముద్రంలోకి రాకుండా వృథాగా పోతుందన్నారు. అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే కాలువలను మరమ్మతు చేసి వృథాగా పోతున్న నీటిని అరికట్టాలని రైతులు కోరారు.

విజయవంతం చేయాలి

సిరిసిల్ల ఎడ్యుకేషన్: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నాచౌక్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు యుఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేస్తోందన్నారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. సీపీఎస్‌ను రద్దుచేయాలన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యుఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు పర్కాల రవీందర్, అవురం సుధాకర్ రెడ్డి, జంగిటి రాజు, వంగ తిరుపతి, తిరుపతి, మహేందర్‌రావు, రమేశ్, స్వామిగౌడ్, సురేశ్, ప్రవీణ్ తదితరులున్నారు.

గ్రానైట్ లారీ బోల్తా

బోయినపల్లి: బోయినపల్లి మండలం కొదురుపాక నుంచి గంగాధర వెళ్లే రహదారిలో బోయినపల్లి సమీపంలోని లోలెవల్ వంతెన వద్ద అదుపు తప్పి వాగులో పడిపోయింది. కొదురపాక నుంచి పెగడపల్లి గ్రానైట్ క్వారీకి వెళ్తుండగా లారీ అదుపుతప్పింది. కాగా ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.